క్లుప్తంగా

శిథిలావస్థకు చేరిన ఆలయం తొలగింపు

మండవల్లి: మండలంలోని అయ్యవారిరుద్ర వరం గ్రామంలోని శిథిలావస్థకు చేరిన శ్రీరా జరాజేశ్వరి సమేత శ్రీ సాంబసదాశివస్వామి ఆలయ తొలగింపు పనులను ప్రారంభించారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు సోమవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. నూతన ఆలయ పునః నిర్మా ణానికి జూన్ 8వ తేదీన శంకుస్థాపన నిర్వహిం చనున్నట్లు ఈఓ పేర్కొన్నారు.

వాటర్ కూలర్ బహూకరణ



మండవల్లి: మండవల్లి గ్రామ పంచాయతీ కార్యాలయానికి రూ.12 వేలు విలువైన వాటర్ కూలర్‌ను దివంగత మెండా హిజ్కియా, మెం డా థెరిసా జ్ఞాపకార్థం కుమారుడు మెండా సురేష్ సోమవారం బహూకరించారు. ఫ్రిజ్‌ను సర్పంచ్ మెండా ఝాన్సీ ప్రారంభించారు. కార్యదర్శి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

పచ్చిరొట్ట విత్తనాలు సిద్ధం

మండవల్లి: మండలంలోని లింగాలలో ప్రకృతి వ్యవసాయ డిజిటల్ సీఆర్పీ గౌతమ్‌కుమార్, మాస్టర్ ట్రైనర్ పృధ్వీ ఆధ్వర్యంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తాతారావు ఆదేశాల మేరకు 18 రకాల పచ్చిరొట్ట విత్తనాలు, 10 కేజీల 150 కిట్స్ సోమవారం తయారు చేశారు. గౌతమ్‌కు మార్ మాట్లాడుతూ రైతులు రుతుపవనాలు వచ్చే ముందు పచ్చిరొట్ట విత్తనాలు చల్లుకో వడం వలన భూసారం పెరుగుతుందన్నారు. భూమిలో తేమ నిల్వలను కాపాడుకోవచ్చని పేర్కొన్నారు. ఈ విధానం వలన ప్రధాన పం ట దిగుబడులు గణనీయంగా పెరుగుతాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల ఇన్‌ఛార్జి నాగవిజయ, ఐసీఆ ర్పీ రమేష్, లీడ్ ఫార్మర్ వీరాంజనేయులు పాల్గొన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

మంత్రిపాలెం(మొవ్వ): మొవ్వ మండలం మం త్రిపాలెం పంచాయతీ పరిధిలోని సూరసాని వారిపల్లిలో మంగళవారం ఉదయం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు తెలిపారు. బందరు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పర్యటన కారణంగా సోమవారం జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని మంగళవారానికి వాయిదా వేసినట్లు వెల్లడిం చారు. పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పాల్గొంటారని, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమాన్ని విజ యవంతం చేయాల్సిందిగా పిలుపు నిచ్చారు.

4,759 మందికి ఉపాధి పనులు



మొవ్వ: ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం ద్వారా మొవ్వ మండలం ఉపాధి పనులు ముమ్మరం గా సాగుతున్నాయి. 4,759 మంది సోమవారం ఉపాధి పొందినట్లు ఏపీవో లక్ష్మీ రెడ్డి తెలిపారు. మండలంలోని 294 గ్రూపులకు చెందిన 4,759 మంది ఉపాధి కూలీలు చెరువు పూడికతీత, పంటబోదుల తవ్వకం, జంగిల్ క్లియరెన్స్ లాంటి 172 పనుల్లో పాల్గొన్నట్లు వెల్లడించారు.

ప్రకృతి జీవ వైవిధ్యాన్ని రక్షించుకోవాలి

మండవల్లి: ప్రకృతిని, జీవ వైవిధ్యాన్ని రక్షించు కోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కర రావు, మండల అధ్యక్షుడు టి.అప్పారావు అన్నారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినో త్సవం పురస్కరించుకుని ఐక్య వేదిక ఆధ్వర్యం లో సోమవారం అంగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఐక్య వేదిక బాధ్యులు పాల్గొన్నారు.

జీవ వైవిధ్య దినోత్సవ ర్యాలీ

పెనమలూరు: మండలంలోని కానూరులో ఇం జినీరింగ్ విద్యార్థులు జీవ వైవిధ్య దినోత్స వాన్ని సోమవారం జరిపారు. కానూరు వీఆ ర్‌సిద్ధార్థ ఇంజినీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు, ఎకో క్లబ్ అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. భూమి పై జీవల మధ్య భేదాన్ని జీవవైవిధ్యం అంటామని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కొల్లా నరేంద్ర పేర్కొ న్నారు. జీవన శైలిలో పర్యావరణం కాలుష్యం బారినపడితే జీవ వైవిధ్యం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తంచేశారు. వ్యవసాయంలో రసా యన ఎరువులు వాడటం వల్ల పక్షి జాతులకు ప్రమాదం ఏర్పడిందని పేర్కొన్నారు.

ఆత్మీయ స్వాగతం..

పోర్టు నిర్మాణ పనులను ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం మచిలీపట్నం వచ్చారు. ఈ సం దర్భంగా ఎమ్మెల్సీ జయమంగళ వెంకటర మణ, గుడివాడ ఎమ్మెల్యే కొడాలి వెంకటేశ్వ రరావు (నాని), పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, కైకలూరు ఎమ్మెల్యే డీఎన్నార్ మర్యాద పూర్వకంగా ముఖ్యమంత్రిని కలిశారు. పుష్ప గుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.







విద్యార్థుల ప్రతిభకు పురస్కారం

- 'పది'లో మున్సిపాలిటీ స్కూళ్ల విద్యార్థుల ప్రతిభ
- 23 మంది విద్యార్థులకు నగదు, కాలేజీ బ్యాగుల పంపిణీ
- ఎస్టీయూ ఆధ్వర్యంలో కార్యక్రమం



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

గుడివాడ టౌన్: గుడివాడ పురపాలక సంఘ పాఠశా లల పరిధిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థు లను సోమవారం సత్కరించారు. ఎస్టీయూ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఇటీవల విడుదలైన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 600 లకు 500 పైబడి మార్కులు సాధించిన విద్యార్థులను నగదు, బహు మతులతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రస్తుతం కార్పొరేట్ పాఠశాలలకు మించి వసతులు కలిగి ఉండటంతో పాటు ఉపాధ్యాయుల బోధన, విద్యా ర్థుల ప్రతిభతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నా రన్నారు. ఇందుకు నియోజకవర్గ టాపర్‌ల జాబి తాలో తమ మున్సిపల్ విద్యార్థులు ఉండటం నిద ర్శనమన్నారు. పట్టణంలోని ఆరు మున్సిపల్ పాఠశాలల పరిధిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన ఆరుగురు విద్యార్థులకు రూ.3 వేలు, రూ.2,500, రూ.1,500 నగదు బహుమతితో పాటు 579 నుంచి 550 మార్కులు సాధించిన 23 మంది విద్యార్థులకు నగదు, కాలేజీ బ్యాగ్‌లు, 549 నుంచి 500 మార్కులు సాధించిన వారిని ఫోల్డర్ ఫైల్స్‌తో సత్కరిం చారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శేఖర్‌సింగ్, మున్సిపల్ ప్రధానోపాధ్యాయులు పీఎల్ నర్స మాంబ, షేక్ జానీ సాహెబ్, టీఎమ్‌ఈ రాణి, ఉమా మహేశ్వరరావు, ఎస్టీయూ రాష్ట్ర కౌన్సి లర్ డి.చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు ఎంవీఎస్ ఎస్ ప్రసాదు, గౌరీ ప్రసాదు, కొమ్ము ప్రసాదు, ప్రధాన కార్యదర్శి పి.ఇమ్మానుయేల్, పీవీఎన్‌డీ ప్రసాదు, అరవింద్, వేణు తదితరులు పాల్గొ న్నారు.

సృజనాత్మకతను వెలికి తీసేందుకు పోటీలు



పామర్రు గ్రంథాలయంలో క్విజ్ పోటీలు నిర్వహిస్తున్న ఝాన్సీరాణి



అగినపర్రులో నీతికథలు చదువుకొంటున్న చిన్నారులు



రాజారామ్మోహన్‌రాయ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

పామర్రు: చిన్నారులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో ఉప యుక్తం అవుతాయని పామర్రు గ్రంథాలయ అధికారి ఎం.ఝాన్సీరాణి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం లో భాగంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యా ర్థుల్లో మేథాశక్తి పెంపొందేందుకు ఇటువంటి క్విజ్ పోటీల్లో నిరంతరం పాల్గొనాలని అన్నారు. పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వీటిని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు. క్విజ్ పోటీల్లో విజేతలకు బహుమతులు ఇచ్చారు. అనంతరం చిన్నారులతో పద్యాలు పాడించారు. సినీ గీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రం థాలయ పాఠకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొ న్నారు.

■ **కొనసాగుతున్న విజ్ఞాన శిబిరం**

మండవల్లి: మండవల్లి గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరం కొనసాగింది. గ్రంథాలయాధికారి షేక్ పర్వీన పొడుపు కథలు, డిక్టేషన్, ఫన్‌టైంపై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాల యాలు విజ్ఞాన గనులని పేర్కొన్నారు. గ్రంథాల సారాన్ని గ్రహించి విజ్ఞానాన్ని పెంపొందించుకో వాలని కోరారు. చిరుప్రాయం నుంచి గ్రంథాలయా లను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

■ **పమిడిముక్కల:** గ్రంథపఠనం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని గ్రంథపాలకురాలు బొబ్బా లావణ్య చిన్నారులకు సూచించారు. అగి నపర్రు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం లో భాగంగా చిన్నారులతో కథలు చదివించారు. కథలు చెప్పారు. వేసవి శిక్షణ శిబిరాలు చిన్నారు లకు ఎంతగానో ఉపయోగపడతాయని, తల్లిదం డ్రులు తమ పిల్లలను గ్రంథాలయాలకు పంపిం చాలని లావణ్య కోరారు. గురజాడ, కపిలేశ్వరపురం , పమిడిముక్కల, మేడూరు శాఖా గ్రంథాలయాల్లో వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నారు.

■ **కైకలూరు:** వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి విద్యార్థులకు గ్రంథాలయాల్లో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణా తరగతులు సోమవా రానికి 15వ రోజుకు చేరాయి. కలిదిండి శాఖ గ్రం థాలయంలో ఆధునిక భారతదేశ పితామహుడు రాజారామ్మోహన్‌రాయ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి విద్యార్థులు నివాళి అర్పిం చారు. గ్రంథాలయాధికారి జె.రమేష్‌బాబు మాట్లా డుతూ మొదటి సంఘసంస్కర్త, సతీసహగమనాన్ని రూపుమాపేందుకు, స్త్రీ విద్యను ప్రోత్సహించి, బాల్యవివాహాలను అరికట్టేందుకు రామ్మోహన్‌రా య్ అవిరళ కృషి చేశారని వివరించారు. విద్యార్థు లతో పుస్తక పఠనం, నీతి కథలు చదివించారు. స్పోకెన్ ఇంగ్లిష్ టీచర్ డీవీ నరేష్ తరగతులు నిర్వ హించారు.

నూతన వస్త్రాల పంపిణీ



నాగాయలంక: స్థానిక వల్లీ దేవసేన సమేత సుబ్ర హ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో నిత్యాన్నదాన కమిటీ ఆధ్వర్యంలో దాతల ఆర్థిక సౌజన్యంతో 50 మంది వృద్ధులు, దివ్యాంగులకు సోమవారం నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. విజయవాడకు చెందిన గునుకుల చంద్రశేఖర్, అనూష దంపతులు వీటిని సమకూర్చారు. స్థాని కులు పొన్నపల్లి శ్రీకాంత్, ప్రశాంతి దంపతుల ఆర్థిక సహకారంతో వృద్ధులు, దివ్యాంగులకు అన్నదానం చేశారు.

125 మందికి వైద్య పరీక్షలు

నడకుదురు(చల్లపల్లి): నడకుదురు శివారు నాదెళ్ల వారిపాలెంలో సోమవారం గ్రేస్ గాస్పెల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. విజయవాడ స్వర హాస్పిటల్ వైద్యులు డాక్టర్ భవా నీ, డాక్టర్ వినీత, డాక్టర్ నాగమల్లేశ్వరరావు 125 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. దైవ సేవకులు గోల్కొండ ఏసురాజు శిబిరాన్ని ప్రారం భించారు. శిబిర నిర్వాహకుడు పాస్టర్ డేవిడ్ గోల్కొండ, ఆస్పత్రి పీఆర్‌ఓ రాజారత్నం రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. విశ్రాంత డీఎస్పీ కె.హరి రాజేంద్రబాబు, నలిగిలి విజయరాజు, సుబ్బారావు, డి.రమణయ్య, రాజు సహకరించారు.

దయాకర్‌కు ఎమ్మెల్సీల పరామర్శ

మచిలీపట్నంటౌన్: ఇటీవల కుమారుడిని కోల్పో యిన ప్రభుత్వ కళాశాలల కాంట్రాక్ట్ లెక్చరర్ల సం ఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దయాకర్‌ను ఎమ్మెల్సీలు పి. కల్పలత, పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి సోమవారం పరామర్శించారు. నగరంలోని దయా కర్ ఇంటికి వెళ్లి ఆయన కుమారుడు ప్రిన్స్ దేవానం ద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. దేవానంద్ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. లేడీయాంప్థిల్ కళాశాల కాంట్రాక్ట్ లెక్చరర్లు మున్వర్, జాషువా, సురేష్, పర్వీన్ తది తరులు పాల్గొన్నారు.

చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం

జమీగొల్వేపల్లి(పామర్రు): మండల పరి ధిలోని జమీగొల్వేపల్లి గ్రామంలో చెరువు అభివృద్ధి పనులను సోమవారం ఏపీవో పొలురాజు ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ సుమారు 300 మందికి పైగా ఉపాధి కూలీలతో ఉపాధి పనులు జరుగుతున్నాయని అన్నారు. చెరువు కట్టల అభివృద్ధి, పంట బోదెల పూడిక తీత పనులు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ గ్రామ పార్టీ అధ్యక్షుడు వల్లభనేని బుల్లిబాబు, నాయకులు కె.గోపాలకృష్ణ,వీ నాగేశ్వరరావు, పీ అనిల్, సీహెచ్ శ్రీకాంత్, పీల్డు అసిస్టెంట్ సీహెచ్ సుబ్బారావు, మేట్లు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

ఏజీపీగా కమలామృతం



గుడివాడ టౌన్: స్థానిక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది జి.రోజ్ కమలామృ తం నియమితులయ్యారు. ఈ మేరకు సెక్ర టరి గవర్నమెంట్ లీగల్ అండ్ లెజిస్లేటివ్ అఫైర్స్ జడ్జి జి.సత్యప్రభాకరరావు నియామకపత్రాన్ని అందజేశారు. కమలా మృతం మూడు సంవత్సరాలు ఈ పదవిలో కొనసాగుతారని నియామకపత్రంలో పేర్కొ న్నారు.

దళిత ద్రోహి చంద్రబాబు

- ఆయనను రాజకీయాల నుంచి సాగనంపాల్సిందే..!
- ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ఫైర్

సాక్షి, అమరావతి: చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండి ఎస్సీ, ఎస్టీలను ఉద్దేశించి, దళితుల్లో ఎవరైనా పుట్టాలనుకుంటారా..? అని కించపరిచినట్లు మాట్లాడిన విషయం నిజం కాదా..? దీనికి ఒక్కదానికి వర్ల రామయ్య సమా ధానం చెప్పి ఆ తర్వాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురించి మాట్లాడితే బాగుంటుందని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ హితవు పలికారు. ఇక చంద్రబాబును దళితులు, అణగారిన వర్గాల ప్రజలు రాజకీయాల నుంచి శాశ్వతంగా సాగనంపే రోజులు దగ్గర్లోనే ఉన్నాయ న్నారు. వర్ల రామయ్యకి చంద్రబాబు పదవి ఎర చూపి ఏమి చేశారో, అప్పుడు వర్ల రామయ్య ఎంత బాధకుగురి అయ్యారో తాను ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. సోమవారం ఆయన వర్ల రామయ్య రౌండ్ టేబుల్ సమావేశానికి కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... రాజ్యసభ సీటు ఇస్తానని చెప్పి తీరని ద్రోహం చేసి ఆ స్థానం తన సామాజిక వర్గం వారికి ఇచ్చారు కదా? ఇది వాస్తవం కాదా? ఇంత అవ మానం జరిగిన ఎందుకు వర్ల రామయ్య అంటిపెట్టుకుని ఆయన పంచన ఉన్నారో అర్థం కావటం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని రౌండ్ టేబుల్ సమావేశాలు పెట్టడం మానుకోవాలని సూచించారు. చంద్ర బాబు హయంలోనే దళితులపై దాడులు జరిగాయన్నారు. ఈరోజు దళితు లకు ఇళ్లు ఇవ్వాల్నా..? అని బాబు అంటున్నారు. ఆయన మదం వెర్రితలలేసి పేదోడి ఇంటి స్థలాలను సమాధులతో పోల్చుతున్నారు. పేదలు కట్టుకునే ఇళ్లు సమాధులైతే.. పేదల కాలనీలు శ్మశానాలైతే చంద్రబాబు ఈ రాష్ట్రం లో పేదలు నివసించే ప్రాంతాల్లోకి వెళ్లి ఇదే విధంగా నోరు మెదపగల డా..? అని ప్రశ్నిస్తున్నాను. బాబు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడైనా దళితులకు సెంటు భూమి అయినా ఇంటి స్థలం కేటాయించారా? అని ప్రశ్నించారు. పేదవారిని, బడుగుల జీవితాలను హేళన చేస్తూ, అనేక సందర్భాల్లో తూలనాడి.. ఆఖరికి దళితుల ఇంటి స్థలాన్ని సమాధులతో పోల్చిన చంద్రబాబును ఎక్కడికెళ్లినా పేదలంతా నిలదీయాలని పిలుపునిచ్చారు. 2024లో ఎన్నికల్లో పూర్తిగా రాజకీయాల నుంచి బాబును ఎస్సీలు సాగనంపుతారని పేర్కొన్నారు.

డంపింగ్ యార్డు ప్రక్షాళనకు శ్రీకారం

గుడివాడ టౌన్: అనేక దశాబ్దాలుగా సమస్యగా మారిన డంపింగ్ యార్డు ప్రక్షాళన కార్యక్రమానికి పురపాలక సంఘం శ్రీకారం చుట్టింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు పురపాలక సంఘ పరి ధిలో ఉత్పత్తి అయ్యే పొడి చెత్త, ఇతర వ్యర్థాలు తొల గించి వాటి స్థానంలో పార్కుల నిర్మాణం, ఇతర అవసరాలకు ఉపయోగపడేలా డంపింగ్ యార్డు స్థలాలను వినియోగించాలనే ప్రతిపాదనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

వ్యర్థాలను వేరు చేసి..

ఇప్పటికే యార్డులో ఏళ్ల తరబడి నిల్వ ఉన్న వ్యర్థాలను లెగసీ వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా ప్లాస్టిక్, ఇనుము, గాజు, చెక్క, ఇసుక వంటివి ఈ యూనిట్ ద్వారా వేరు చేస్తారు. ప్రైవేట్ యాజమాన్యం ఈ ప్రక్రియ మొత్తాన్ని చేపట్టనుంది. ఇందులో ఉత్పత్తి అయ్యే ఇసుక, ఇతర మట్టి సైన్స్ ల్యాబ్‌కు పంపి పరీక్షిస్తారు. అవసరాన్ని బట్టి పురపా లక సంఘ పరిధిలోని పల్లపు ప్రాంతాలు మెరక చేసేందుకు ఈ రద్దును వినియోగిస్తారు. ఇక ఇనుము, ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలను యూనిట్ నిర్వా హకులే రీసైక్లింగ్‌కు తరలిస్తారు.

మున్సిపాలిటీకి ఖర్చు లేదు..

ఈ యూనిట్ నిర్వాహణకు గాను ఇతర ఖర్చులు ఏవీ పురపాలక సంఘం భరించాల్సిన అవసరం లేక పోవడంతో పురపాలక సంఘానికి ఎంతో భారం తగ్గుతుందని అధికారులు అంటున్నారు. మొత్తం 55 వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాల నిల్వలు ఉన్నాయని, వీటిని నాలుగు నెలల్లో ప్రక్షాళన చేసి తరలించి పుర పాలక సంఘానికి డంపింగ్ యార్డు స్థలాన్ని అప్పగించాల్సిందిగా అంగీకారం కుదిరిందని అధి కారులు తెలిపారు.

త్వరలో ప్రారంభిస్తాం..



ఇప్పటికే ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు పూర్తయింది. విద్యుత్ సరఫరా, యంత్రాలు అమర్చడం పూర్తిచే శారు. రెండు రోజులు ట్రయల్ రన్ ప్రారం భిస్తారు. పనితీరును పూర్తిగా పరిశీలించిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంక టేశ్వరరావు (నాని) చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తాం.

–వి.మురళీకృష్ణ, మున్సిపల్ కమిషనర్



సిద్ధంగా ఉన్న ప్రాసెసింగ్ యూనిట్

వైభవంగా విగ్రహాల పునఃప్రతిష్ఠ



సీతారాముల విగ్రహాల పునఃప్రతిష్ఠ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు

కైకలూరు: సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ స్వామి విగ్రహాల పునఃప్రతిష్ఠ శిరిడి సాయిబాబా ధ్యాన మందిర అధ్యక్షుడు కొనిజేటి శ్రీనివాసరావు అధ్వ ర్యంలో సోమవారం దానగూడెం ఎస్సీ ఏరి యాలో జరిగింది. ఉదయం గోపూజ, వేదస్వస్తి తదితర పూజలు నిర్వహించారు. అనంతరం అఖండ అన్న సమారాధన చేశారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ అడవి కృష్ణ, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) కుమారుడు శ్యామ్ ఫణికుమార్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు భట్రాజు శివాజీ, ఆలయ ధర్మకర్త ఇంటి రఘు, వార్డు సభ్యురాలు బుజ్జిమ్మ, క్రీస్తురాజు, బొర్రా శ్యామ్‌సుందర్, అన్నం రాంబాబు, యానాల బస వయ్య, నేరేళ్ళ చిన్నికృష్ణ, వరదబాబు పాల్గొ న్నారు.

టిడ్కో ఇళ్ల అనర్హులకు సొమ్ము వాపస్

మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ



కమిషనర్

గుడివాడ టౌన్: టిడ్కో ఇళ్ల కేటాయింపుల్లో వసూలు చేసిన మొత్తాల్లో అనర్హుల సొమ్ము తిరిగి చెల్లించేం దుకు పురపాలక సంఘం నిర్ణయం తీసుకుందని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన చాంబర్‌లో విలేకరులతో మాట్లాడారు. ఏ,బీ,సీ కేటగిరిల్లో ఇళ్లు కేటాయించా మన్నారు. ఏ కేటగిరి 300 చదరపు అడుగుల లబ్ధి దారులు ఏ విధమైన సొమ్ము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. బీ కేటగిరి లబ్ధిదారులు రూ.25 వేలు, సీ కేటగిరి లబ్ధిదారులు రూ.50 వేలు చెల్లించార న్నారు. అయితే కొన్ని కార ణాల వలన 2018లో తయారు చేసిన జాబితాలో కొందరు పట్టణం విడిచి వెళ్లి పోయారని, లబ్ధిదారుల్లో కొం దరు 40 ఏళ్ల వయస్సు నిండిన వారు ఉండటంతో వారికి బ్యాంకు రుణం అర్హత వయస్సు దాటిపోవడం వంటి కారణాలతో వారిని అనర్హులుగా గుర్తించామన్నారు. వీరు తాము చెల్లించిన సొమ్మును తిరిగి ఇవ్వాల్సిందిగా రాతపూర్వకంగా కోరితే వారు కట్టిన దరావత్తు తిరిగి చెల్లిస్తామని ఆయన అన్నారు.

మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న నాయకులు

గుడివాడ టౌన్: స్థానిక వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం సోమవా రానికి 10 రోజులు పూర్తయినట్లు సంఘం నాయ కులు తెలిపారు. సంక్షేమ సంఘం సభ్యుల సౌజ న్యంతో వేసవికాలం పూర్తయ్యే వరకు ఈ కార్య క్రమం కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. పెద్ద సంఖ్యలో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నందివాడ వైస్ ఎంపీపీ పూడి సుధాకరరావు, వెలమ సంఘం నాయకులు బి మురళీధర్, జి.ప్రభాకరరావు, వంగపండు బ్రహ్మజీ, ఎం.శ్రీధర్, ఆర్ కృష్ణ, మూకల సత్యన్నారా యణ, ఎస్ రంగారావు, సింగిరెడ్డి గగారిన్ తదిత రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ధ్యానంలో శిక్షణ

మచిలీపట్నంటౌన్: నగరంలోని గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు కొనసాగుతున్నాయి. 15వ రోజు సోమవారం పలు అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యా ర్థులతో ఉపాధ్యాయిని విజయ ధ్యానం చేయిం చారు. అనంతరం భగవద్గీత 12వ అధ్యాయంలోని 12వ శ్లోకాన్ని నేర్పించారు. ఉపాధ్యాయిని దుర్గా భవానీ గణితం నేర్పించారు.